| 10వ అధ్యాయము | | Luke Chapter 10 |
|---|---|---|
| అటు తరువాత ప్రభువు డెబ్బది మంది ఇతరులను నియమించి, తాను వెళ్ళబోవు ప్రతి ఊరికిని ప్రతి చోటునకును తనకంటె ముందు యిద్దరిద్దరినిగా పంపెను. | 1 | After these things the LORD appointed other seventy also, and sent them two and two before his face into every city and place, whither he himself would come. |
| పంపినపుడు ఆయన వారితో "కోత విస్తారముగా నున్నది గాని పనివారు కొద్దిమందియే కాబట్టి కోతయజమానుని తన కోతకు పనివారిని పంప వేడుకొనుడి. | 2 | Therefore said he unto them, ***The harvest truly is great, but the labourers are few: pray ye therefore the Lord of the harvest, that he would send forth labourers into his harvest.*** Matt 9:37, John 4:35 |
| మీరు వెళ్ళుడి తోడేళ్ళ మధ్యకు గొఱ్ఱె పిల్లలను పంపినట్లు నేను మిమ్మును పంపుచున్నాను. | 3 | ***Go your ways: behold, I send you forth as lambs among wolves.*** **Matt 10:16** |
| మీరు సంచినైననుజాలెనైననుచెప్పులనైనను తీసుకొని పోవద్దు. | 4 | ***Carry neither purse, nor scrip, nor shoes: and salute no man by the way.*** |
| త్రోవలో ఎవరినైనను కుశల ప్రశ్నలడుగవద్దు మీరు ఏ యింట నైనను ప్రవేశించినప్పుడు ఈ యింటికి సమాధానమగు గాక యని మొదట చెప్పుడి. | 5 | ***And into whatsoever house ye enter, first say, Peace be to this house*** **Matt 10:13** |
| సమాధాన పాత్రుడు అక్కడ నుండిన యెడల మీ సమాధానము అతని మీద నిలుచును లేనియెడల అది మీకు తిరిగివచ్చును. | 6 | ***And if the son of peace be there, your peace shall rest upon it: if not, it shall turn to you again.*** |
| వారు మీకిచ్చు పదార్థములను తినుచు త్రాగుచు ఆ యింటిలోనే యుండుడి. పనివాడు తన జీతమునకు పాత్రుడు. ఇంటింటికి తిరుగవద్దు. | 7 | ***And in the same house remain, eating and drinking such things as they give: for the labourer is worthy of his hire. Go not from house to house.*** **1st Cor 9:14, Gal 6:6, 1st Tim 5:17** |
| మరియు మీరు ఏ పట్టణములోనైనను ప్రవేశించునప్పుడు, వారు మిమ్మును చేర్చుకొంటే మీ ముందరపెట్టునవి తినుడి. | 8 | ***And into whatsoever city ye enter, and they receive you, eat such things as are set before you:*** |
| అందులోనున్న రోగులను స్వస్థపరచుడి - దేవుని రాజ్యము మీ దగ్గరకు వచ్చియున్నదని వారితో చెప్పుడి. | 9 | ***And heal the sick that are therein, and say unto them, The kingdom of God is come nigh unto you.*** **Dan 2:44, Matt 3:2, Matt 4:17, Matt 4:23, Matt 6:10, Matt 10:7, Matt 12:28, Luke 11:20, Luke 21:31** |
| మీరు ఏ పట్టణములోనైనా ప్రవేశించినప్పుడు వారు మిమ్మును చేర్చుకొనక పోయిన యెడల,మీరు దాని వీధులలోనికి పోయి | 10 | ***But into whatsoever city ye enter, and they receive you not, go your ways out into the streets of the same, and say,*** |
| మా పాదములకు అంటిన మీ పట్టణపు ధూళిని మీ ఎదుటనే దులిపి వేయు చున్నాము అయినను దేవుని రాజ్యము సమీపించియున్నదని తెలిసికొనుడని చెప్పుడి. | 11 | ***Even the very dust of your city, which cleaveth on us, we do wipe off against you: notwithstanding be ye sure of this, that the kingdom of God is come nigh unto you.*** **Matt 10:14, Mark 6:11, Acts 13:51, 18:6** |
| ఆ పట్టణపు గతి కంటె సొదొమ పట్టణపు గతి ఆ దినమున ఓర్వ దగినదై యుండునని మీతో చెప్పుచున్నాను. | 12 | ***But I say unto you, that it shall be more tolerable in that day for Sodom, than for that city.*** |
| అయ్యో కొరాజీనా, అయ్యో బేత్సయిదా, మీ కొరకు చేయబడిన అద్భుతములు తూరు సీదోను పట్టణములలో చేయబడిన యెడల వారు పూర్వమే గోనెపట్ట కట్టుకొని బూడిదవేసుకొనికూర్చుండి మారుమనస్సుపొంది యుందురు. | 13 | ***Woe unto thee, Chorazin! woe unto thee, Bethsaida! for if the mighty works had been done in Tyre and Sidon, which have been done in you, they had a great while ago repented, sitting in sackcloth and ashes.*** **Matt 11:21** |
| అయినను విమర్శకాలము నందు మీ గతి కంటె తూరు సీదోను పట్టణముల వారి గతి ఓర్వదగినదై యుండును. | 14 | ***But it shall be more tolerable for Tyre and Sidon at the judgment, than for you.*** |
| ఓ కపెర్నహూమా, ఆకాశము మట్టుకు హెచ్చింప బడెదవా? నీవు పాతాళము | 15 | ***And thou, Capernaum, which art exalted to heaven, shalt be thrust down to hell.*** |

| | | |
|---|---|---|
| వరకు త్రోసివేయబడి దిగిపోదువు. | | |
| మీ మాట వినువాడు నా మాట వినును, మిమ్మును నిరాకరించువాడు, నన్ను నిరాకరించును, నన్ను నిరాకరించు వాడు నన్ను పంపిన వానిని నిరాకరించును" అనెను. | 16 | ***He that heareth you heareth me; and he that despiseth you despiseth me; and he that despiseth me despiseth him that sent me.*** |
| ఆ డెబ్బది మంది శిష్యులు సంతోషముతో తిరిగి వచ్చి - ప్రభువా, దయ్యములు కూడా నీ నామమువలన మాకు లోబడుచున్నవని చెప్పగా, | 17 | And the seventy returned again with joy, saying, Lord, even the devils are subject unto us through thy name. |
| ఆయన -"సాతాను మెరుపువలె ఆకాశము నుండి పడుట చూచితిని. | 18 | And he said unto them, *I beheld Satan as lightning fall from heaven.* |
| పాములను తేళ్ళను త్రొక్కుటకును శత్రువు బలమంతటి మీదను మీకు అధికారము ననుగ్రహించి యున్నాను ఏదియు మీ కెంత మాత్రమును హాని చేయదు. | 19 | *Behold, I give unto you power to tread on serpents and scorpions, and over all the power of the* ***enemy****: and nothing shall by any means hurt you.* Matt 13:25, 1st Peter 5:8 |
| అయినను దయ్యములు మీకు లోబడుచున్నవని సంతోషింపక మీ పేరులు పరలోకమందు వ్రాయబడి యున్నవని సంతోషించుడి" అని వారితో చెప్పెను. | 20 | *Notwithstanding in this rejoice not, that the spirits are subject unto you; but rather rejoice, because your names are written in heaven.* |
| ఆ ఘడియలోనే యేసు పరిశుద్ధాత్మ యందు బహుగా ఆనందించి - "తండ్రీ, ఆకాశమునకును భూమికిని ప్రభువా, నీవు జ్ఞానులకును వివేకులకును ఈ సంగతులను మరుగు చేసి పసిబాలురకు బయలుపరచితివని నిన్ను స్తుతించు చున్నాను అవును తండ్రీ, ఆలాగు నీ దృష్టికి అనుకూల మాయెను. | 21 | In that hour Jesus rejoiced in spirit, and said, *I thank thee, O Father, Lord of heaven and earth, that thou hast hid these things from the* ***wise*** *and prudent, and hast revealed them unto babes: even so, Father; for so it seemed good in thy sight.* 1st Cor 1:21 |
| సమస్తమును నా తండ్రి చేత నాకు అనుగ్రహింపబడినది కుమారుడెవరో తండ్రి తప్ప మరెవరును యెరుగరు తండ్రి ఎవరో కుమారు డును, కుమారుడెవనికి ఆయనను బయలుపరచ నుద్దేశించెనో అతడును తప్ప మరెవరును ఎరుగరు" అని చెప్పెను. | 22 | ***All*** *things are delivered to me of my Father: and no man knoweth who the Son is, but the Father; and who the Father is, but the Son, and he to whom the Son will reveal him.* Matt 11:27, 28:18, John 3:35, 17:2, 1st Cor 15:27, Eph 1:21 |
| అప్పుడాయన తన శిష్యులవైపు తిరిగి- "మీరు చూచుచున్న వాటిని చూచు కన్నులు ధన్యమైనవి | 23 | And he turned him unto his disciples, and said privately, *Blessed are the eyes which see the things that ye see:* Matt 13:16, 16:17, John 20:29 |
| అనేకమంది ప్రవక్తలును, రాజులును, మీరు చూచుచున్నవి చూడగోరి చూడకయు, వినగోరి వినకయు నుండిరని మీతో చెప్పుచున్నాను" అని ఏకాంతమందు వారితో అనెను. | 24 | ***For I tell you, that many prophets and kings have desired to see those things which ye see, and have not seen them; and to hear those things which ye hear, and have not heard them.*** |
| ఒక ధర్మశాస్త్రోపదేశకుడు యేసును పరీక్షింపజూచి- బోధకుడా, నిత్యజీవమునకు వారసుడనగుటకు నేనేమి చేయవలెనని ఆయన నడుగగా, | 25 | And, behold, a certain **lawyer** stood up, and tempted him, saying, **Master**, what shall I do to inherit eternal life? Matt 22:35 Matt 19:16 |
| ఆయన - "ధర్మశాస్త్ర మందేమి వ్రాయబడియున్నది? నీవేమి చదువుచున్నావు"? అని అతనినడుగగా, | 26 | He said unto him, ***What is written in the law? how readest thou?*** |
| అతడు - 'నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణహృదయముతోను పూర్ణమనస్సుతోను పూర్ణ శక్తి తోను పూర్ణ వివేకముతోను ప్రేమింపవలయుననియు, నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెననియు వ్రాయబడియున్నది" అని చెప్పెను. | 27 | And he answering said, **Thou** shalt love the Lord thy God with all thy heart, and with all thy soul, and with all thy strength, and with all thy mind; and **thy neighbour** as thyself. Deut 6:5, Deut 10:12, Mark 12:30, Matt 22:37 Lev 19:18, Matt 5:43, Matt 19:19, Matt 22:39, Mark 12:31, Rom 13:9, Gal 5:14, Jam 2:8 |
| అందుకాయన - "నీవు సరిగా చెప్పితివి ఆలాగు చేయుము అప్పుడు జీవించెదవు" అని అతనితో చెప్పెను. | 28 | And he said unto him, ***Thou hast answered right: this do, and thou shalt live.*** |
| అయితే ఆ బోధకుడు తాను నీతిమంతుడైనట్టు కనబరచు కొనగోరి, నా పొరుగువాడెవడని యేసును అడిగెను. | 29 | But he, willing to justify himself, said unto Jesus, And who is my neighbour? |
| అందుకు యేసు- "ఒక మనుష్యుడు యెరూషలేము నుండి యెరికో | 30 | And Jesus answering said, ***A certain man went*** |

| | | |
|---|---|---|
| పట్టణమునకు ప్రయాణమై వెళ్ళుచు దొంగల చేతిలో చిక్కెను వారు అతని బట్టలు దోచుకొని అతనిని కొట్టి కొన ప్రాణముతో అతని నక్కడ విడిచి పోయిరి. | | ***down from Jerusalem to Jericho, and fell among thieves, which stripped him of his raiment, and wounded him, and departed, leaving him half dead.*** |
| అప్పుడొక యాజకుడు ఆ మార్గము ద్వారా వెళ్ళుట తటస్థించెను. ఆ యాజకుడాతనిని జూచి ప్రక్కగా పోయెను. | 31 | ***And by chance there came down a certain priest that way: and when he saw him, he passed by on the other side.*** |
| ఆలాగుననే లేవీయుడొకడు ఆ చోటికివచ్చి చూచి ప్రక్కగా పోయెను. | 32 | ***And likewise a Levite, when he was at the place, came and looked on him, and passed by on the other side.*** |
| అయితే ఒక సమరయుడు ప్రయాణమై ఆ మార్గము ద్వారా పోవుచు అతడు పడియుండుట చూచి, అతని దగ్గరకు వచ్చి, అతని మీద జాలిపడి, నూనెయు ద్రాక్షారసమును పోసి | 33 | ***But a certain Samaritan, as he journeyed, came where he was: and when he saw him, he had compassion on him,*** |
| అతని గాయములను కట్టి, తన వాహనము మీద నెక్కించి, ఒక సత్రమునకు తీసుకొనిపోయి అతని పరామర్శించెను. మరుసటి దినము ఆ సత్రపు యజమానికి | 34 | ***And went to him, and bound up his wounds, pouring in oil and wine, and set him on his own beast, and brought him to an inn, and took care of him.*** |
| రెండు దేనారములిచ్చి అతనితో ఇతనిని పరామర్శించుము. నీవింకేమైనను అతని మీద వెచ్చించిన యెడల నేను తిరిగి వచ్చినప్పుడు నీకు దానిని చెల్లించెదనని చెప్పిపోయెను. కాగా | 35 | ***And on the morrow when he departed, he took out two pence, and gave them to the host, and said unto him, Take care of him; and whatsoever thou spendest more, when I come again, I will repay thee.*** |
| దొంగల చేతికి చిక్కినవానికి ఈ ముగ్గురిలో ఎవడు పొరుగు వాడాయెనని నీకు తోచుచున్నది?" అనియేసుఅడుగగా | 36 | ***Which now of these three, thinkest thou, was neighbour unto him that fell among the thieves?*** |
| -నతడు, "అతని మీద జాలి పడినవాడే"అని చెప్పెను.అందుకు యేసు- "నీవును వెళ్ళి ఆలాగు చేయుము" అని అతనితో చెప్పెను. | 37 | And he said, He that shewed mercy on him. Then said Jesus unto him, ***Go, and do thou likewise.*** |
| వారు ప్రయాణమై పోవుచు ఒక గ్రామములో ప్రవేశించిరి. మార్త అనునొక స్త్రీ ఆయనను తన యింటికి హ్వానించెను. | 38 | Now it came to pass, as they went, that he entered into a certain village: and a certain woman named Martha received him into her house. |
| ఆమెకు మరియను ఒక సహోదరి యుండెను. ఈమె యేసు పాదముల యొద్ద కూర్చుండి ఆయన బోధ వినుచుండెను. | 39 | And she had a sister called Mary, which also sat at Jesus' feet, and heard his word. |
| మార్త విస్తారమైన పని పెట్టుకొనుట చేత తొందరపడి ఆయన యొద్దకు వచ్చి - ప్రభువా, నేను ఒంటరిగా పనిచేయుటకు, నా సహోదరి నన్ను విడిచి పెట్టినందుకు నీకు చింత లేదా ? నాకు సహాయము చేయమని ఆమెతో చెప్పుమనెను. | 40 | But Martha was cumbered about much serving, and came to him, and said, Lord, dost thou not care that my sister hath left me to serve alone? bid her therefore that she help me. |
| అందుకు ప్రభువు - "మార్తా, మార్తా, నీవనేకమైన పనులను గూర్చి విచారము కలిగి తొందరపడుచున్నావు గాని అవసరమైనది ఒక్కటే. | 41 | And Jesus answered and said unto her, ***Martha, Martha, thou art careful and troubled about many things:*** **Matt 6:25, Luke 12:22-23, Phil 4:6, 1st Pet 5:7** |
| మరియ ఉత్తమమైన దానిని ఏర్పరచుకొనెను. అది ఆమె యొద్ద నుండి తీసివేయబడదు" అని ఆమెతో చెప్పెను. | 42 | ***But one thing is needful: and Mary hath chosen that good part, which shall not be taken away from her.*** |